

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 04-12-2025 | సంపుటి - 26 | సంచిక -196 | రూ : 4 | పేజీలు: 8




2లో

## మూగ బాలుడిపై
# కుక్కల దాడి..

సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- హయత్‌నగర్‌లో మూగ బాలుడిపై వీధి కుక్కల దాడి
- బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు రేవంత్ ఆర్డర్
- వీధి కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం

## జీహెచ్ఎంసీ
## విస్తరణ ప్రక్రియ..

నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం




2లో

# ఆటోలో మృతదేహాలు..

## హైదరాబాద్ పాతబస్తీలో కలకలం

- ఘటనా స్థలంలో మూడు సిరంజీల లభ్యం
- డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగానే మరణించారని అనుమానాలు
- మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం తరలించి పోలీసుల దర్యాప్తు



2లో



## బస్తర్ అడవుల్లో
# భారీ ఎన్‌కౌంటర్

2లో

- దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు
- 12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం
- కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి

## కోకాపేటలో మరోసారి
# కోట్లు పలికిన భూములు..




2లో

రూ.131 కోట్లు ఎకరా భూమి

- నియోపోలిస్ భూములకు ముగిసిన మూడో విడత వేలం
- ప్లాట్ నెంబర్ 19లో ఎకరా రూ.131 కోట్లు, ప్లాట్ నెంబర్ 20లో ఎకరా రూ.118 కోట్లు

# దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో చెక్ ఇన్ సమస్య..

- ఎయిర్ పోర్టుల్లోని కంప్యూటర్లలో మొరాయించిన మైక్రోసాఫ్ట్ విండోస్
- విమానాలు ఆలస్యం కావడంతో ప్రయాణికుల అవస్థలు
- శంషాబాద్ ఎయిర్ పోర్టులో పలు విమానాల రాకపోకలు ఆలస్యం




2లో



2లో

## వ్యవసాయ రంగం బలోపేతానికి
# పంచసూత్రాలు..

- 'రైతన్నా.. మీ కోసం' సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు

# జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియ.. నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

* **గ్రేటర్ హైదరాబాద్ శివారులోని మున్సిపాలిటీలను విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం**
* **మంత్రివర్గ నిర్ణయానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం**
* **27 మున్సిపాలిటీలను విలీనం చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్**

హైదరాబాద్, డిసెంబర్ 03 :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తరణ ప్రక్రియ పూర్తయింది. గ్రేటర్ హైదరాబాద్ శివారులోని పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయాలన్న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయానికి జిష్ణుదేవ్ వర్మ సోమవారం ఆమోదం తెలిపారు. దీంతో హైదరాబాద్ నగర పరిధిలోని మొత్తం 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. నిన్నటి నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. విలీనమైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రికార్డులను స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బాధ్యతలను డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు అప్పగించింది.

**A. చార్మినార్ జోన్:**
1. ఆదిభట్ల
2. బడంగ్ పేట్
3. జల్ పల్లి
4. శంషాబాద్
5. తుర్కయాంజాల్.

**B. శేరిలింగంపల్లి జోన్:**
1. బండ్లగూడ జాగీర్
2. మణికొండ
3. నార్సింగి
4. అమీన్ పూర్
5. తెల్లాపూర్

**C. ఎల్బీనగర్ జోన్:**
1. మీర్ పేట్
2. పెద్ద అంబర్ పేట
3. తుక్కుగూడ
4. దమ్మాయిగూడ
5. ఘట్ కేసర్
6. పీర్జాదిగూడ
7. పోచారం

**D. సికింద్రాబాద్ జోన్**
1. బోడుప్పల్
2. జవహర్ నగర్
3. నాగారం
4. తూంకుంట

**E. కూకట్ పల్లి జోన్:**
1. దుండిగల్
2. గుండ్లపోచంపల్లి
3. కొంపల్లి
4. మేడ్చల్
5. నిజాంపేట్
6. బొల్లారం.

# బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్ గఢ్, డిసెంబర్ 03 : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్‌దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టి, అదనపు బలగాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్‌పై బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని తెలిపారు.

# కోకాపేటలో మరోసారి కోట్లు పలికిన భూములు.. రూ.131 కోట్లు ఎకరా భూమి

హైదరాబాద్, డిసెంబర్ 03 : హైదరాబాద్ పరిసర ప్రాంతమైన కోకాపేటలో భూములు మరోసారి కోట్లాది రూపాయలు పలికాయి. ఫ్లాట్ నెంబర్ 19లో ఎకరా భూమి ఏకంగా రూ.131 కోట్లకు అమ్ముడుపోయింది. మొత్తం నాలుగు ఎకరాల భూమిని వేలం వేయగా ప్రభుత్వానికి రూ.524 కోట్ల ఆదాయం సమకూరింది. అదేవిధంగా, ఫ్లాట్ నెంబర్ 20లో కూడా వేలం నిర్వహించారు. కోకాపేటలోని నియోపొలిస్ భూములకు సంబంధించి ఈరోజు మూడో విడత వేలం ప్రక్రియ ముగిసింది. ఈ వేలంలో ఫ్లాట్ నెంబర్ 19లో ఎకరా భూమి రూ.131 కోట్లు, ఫ్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర పలికింది. ఈరోజు జరిగిన వేలంలో 8.04 ఎకరాలకు గాను హెచ్ఎండీఏకు సుమారు రూ. వెయ్యి కోట్ల ఆదాయం వచ్చింది.మొత్తంగా మూడు విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో హెచ్ఎండీఏ వేలం వేస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈవేలం నిర్వహించనున్నారు.

# భారత్‌తో యుద్ధానికి ఆసిమ్ మునీర్ తహతహ : ఇమ్రాన్‌ఖాన్ సోదరి




పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోదరి అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో యుద్ధం కోసం పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తహతహలాడుతున్నారని పేర్కొన్నారు. అయితే, తన సోదరుడు మాత్రం పొరుగుదేశంతో స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు చేశారన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అలీమా ఈ వ్యాఖ్యలు చేశారు. మునీర్‌ను ఇస్లామిక్ ఛాందసవాదిగా అభివర్ణించారు. ఇమ్రాన్ స్వేచ్ఛావాది అని అన్నారు. ఈ సందర్భంగా మేలో భారత్ పాక్ మధ్య యుద్ధానికి గల కారణం గురించి ప్రశ్న ఎదురవగా.. ఆమె మునీర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ఆసిమ్ మునీర్ ఇస్లామిక్ ఛాందసవాది. అందుకే అతడు భారత్‌తో యుద్ధం కోసం ఆరాటపడుతున్నాడు. ఇమ్రాన్‌ఖాన్ పొరుగుదేశంతో స్నేహపూర్వక సంబంధాలకు ప్రయత్నాలు చేశారు. సందర్భం వచ్చినప్పుడల్లా మునీర్ భారత్‌తో ఘర్షణలకు దిగుతాడు. ఇది భారత్‌తో పాటు దాని మిత్ర దేశాలకు కూడా నష్టమే' అని అన్నారు. మాజీ ప్రధాని జైల్లోనే మృతి చెందారంటూ పెద్దఎత్తున ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆయన మరో సోదరి ఉజ్మా ఖానుమ్ ఇమ్రాన్‌ను మంగళవారం కలిసిన సంగతి తెలిసిందే. సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇమ్రాన్ జైల్లో సురక్షితంగానే ఉన్నారని, అయితే మానసికంగా వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. తాను జైలు శిక్ష అనుభవించడానికి ఆసిమ్ మునీర్ కారణమని ఇమ్రాన్ తనతో చెప్పాడని ఉజ్మా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాక్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. పాక్ ప్రజలను అణచివేసేందుకు వాళ్లు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఇందులో ఒక నేపాలీతో సహా 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. ఈ క్రమంలో కొన్ని రోజుల పాటు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగాయి. అనంతరం ఇరుదేశాలు కాల్పుల విరమణను ప్రకటించాయి.

# వ్యవసాయ రంగం బలోపేతానికి పంచసూత్రాలు.. గత పాలనను సరిదిద్దుతాం

అమరావతి, డిసెంబర్ 03 : ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం 'పంచసూత్రాల'ను అమలు చేస్తున్నామని, ప్రతి రైతు వీటిని ఆచరించి లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. 'రైతన్నా... మీ కోసం' సభలో ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు.గత ఐదేళ్లలో జరిగిన భూ అవకతవకలను, ల్యాండ్ గోల్మాల్‌ను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించానని చంద్రబాబు తెలిపారు. తమకు నచ్చిన భూములు ఇవ్వని వారిని 22ఏ జాబితాలో పెట్టి వేధించారని, వాటన్నింటినీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. నాటి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి కూటమి ఏర్పడిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, దీపం 2.0 కింద మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలను వివరించారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై ఒక్క గుంత కూడా లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయమే రాష్ట్రానికి బలమని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందిస్తామని చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాలని, అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# సర్పంచ్ అభ్యర్థుల వింత ప్రచారం.. ఎలుగుబంటి, చింపాంజీ వేషధారణ

రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తొలి విడత ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచడమే కాదు, చిత్ర విచిత్ర విన్యాసాలు ప్రదర్శిస్తున్నారు. అయితే అనేక గ్రామాల్లో ప్రస్తుతం కోతుల సమస్య ఎక్కువగా ఉండటంతో, వాటి బెడద తప్పించిన వారికే ఓటు వేస్తామని ఓటర్లు చెబుతున్నారు. అనేక గ్రామ పంచాయితీల్లో ప్రస్తుతం కోతుల బెడదనే మేనిఫెస్టోగా తయారైందంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. కాగా దీనినే అవకాశంగా తీసుకొని ఓ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు వినూత్న ప్రచారానికి తెర లేపారు. హన్మకొండ జిల్లా నేరేళ్లలో తమను ఎన్నుకుంటే కోతుల బాధ తప్పిస్తామని హామీ ఇస్తున్నారు. ఊరికే హామీ ఇవ్వడమే కాకుండా.. తమ అనుచరులకు ఎలుగుబంటి, చింపాంజీ వేషధారణ వేయించి, వాటిని తరిమేయిస్తున్నారు. తమను ఎన్నుకుంటే శాశ్వతంగా కోతుల బెడద తప్పిస్తామని చెబుతున్నారు. కాగా గ్రామస్తులు, యువకులు ఎలుగుబంటి, చింపాంజీ వేషధారణతో కలిసి ఫోటోలు దిగుతున్నారు. పాపం ఓట్ల కోసం ఎన్ని తిప్పలు పడుతున్నారో అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# మూగ బాలుడిపై కుక్కల దాడి.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 03 : హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన మూగ బాలుడు ప్రేమ్ చంద్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, ఈ ఉదయం పత్రికల్లో ఈ వార్తను చూసి కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో మాట్లాడి, బాలుడికి అత్యుత్తమ వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం... బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారికి అవసరమైన తక్షణ సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. కమిషనర్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, నగరంలో వీధి కుక్కల సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గతంలో జరిగిన సంఘటనలను గుర్తుచేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర ఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కల నియంత్రణకు తక్షణమే పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని అధికారులను గట్టిగా ఆదేశించారు.

# దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో చెక్ ఇన్ సమస్య.. విమానాలు తీవ్ర ఆలస్యం

హైదరాబాద్, డిసెంబర్ 03 : మైక్రోసాఫ్ట్ విండోస్‌లో ఏర్పడిన సమస్య వల్ల దేశవ్యాప్తంగా విమానాల రాకపోకల్లో తీవ్ర ఆలస్యం చోటుచేసుకుంటోంది. ప్రయాణికుల చెక్ ఇన్ వ్యవస్థ మొరాయించడంతో విమానాలు ఆలస్యమవుతున్నాయని అధికారులు తెలిపారు. దీంతో దేశంలోని పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు పడుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. దీంతో శబరిమల వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**శంషాబాద్ లో పలు విమానాలు రద్దు..**

శంషాబాద్ నుంచి ఢిల్లీ, మదురై, బెంగళూరు, గోవా, కోల్‌కతా, భువనేశ్వర్ వెళ్లాల్సిన 7 విమానాలను అధికారులు రద్దు చేశారు. అదేవిధంగా వివిధ నగరాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన 12 విమానాలు కూడా రద్దయినట్లు అధికారులు పేర్కొన్నారు. నిర్వహణ కారణాల వల్ల ఈ విమాన సర్వీసులు రద్దయినట్లు విమానయాన సంస్థలు వెల్లడించాయి.

**విండోస్ సేవల్లో అంతరాయం వల్లే..**

ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్ సేవలకు అంతరాయం కలిగిందని నిపుణులు తెలిపారు. దీంతో ఎయిర్‌పోర్టుల వద్ద ఐటీ సర్వీసులు, చెక్ ఇన్ వ్యవస్థలు పనిచేయడంలేదని వెల్లడించారు. దీంతో విమానాశ్రయాల్లో చెక్ ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను ఎయిర్ పోర్ట్ సిబ్బంది మాన్యువల్ గా చేస్తున్నారు. దీనివల్ల విమాన సర్వీసులు ఆలస్యమవుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ సమస్యపై

# ఆటోలో మృతదేహాలు.. హైదరాబాద్ పాతబస్తీలో కలకలం

హైదరాబాద్, డిసెంబర్ 03 : హైదరాబాద్‌లోని పాతబస్తీలో కలకలం చోటుచేసుకుంది. బుధవారం ఉదయం చాంద్రాయణగుట్టలోని ఫ్లైఓవర్ కింద నిలిపి ఉంచిన ఆటోలో ఇద్దరు యువకులు విగతజీవులుగా కనిపించడంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)లుగా గుర్తించారు. డ్రగ్ ఓవర్ డోస్ కారణంగానే యువకులు చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ఘటనాస్థలంలో మూడు సిరంజీలను క్లూస్ టీమ్ గుర్తించింది. దీంతో ముగ్గురు యువకులు డ్రగ్స్ తీసుకున్నట్లు తెలుస్తోందని, చనిపోయిన యువకులతో కలిసి డ్రగ్స్ తీసుకున్న మూడో వ్యక్తి ఎవరనేది గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నామని, యువకుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా

# బీసీ రిజర్వేషన్ల పై హై కోర్టులో విచారణ

* **బీసీ రిజర్వేషన్ల పై హై కోర్టులో విచారణ**
* **కౌంటర్ దాఖలకు నాలుగు వారాల సమయం కోరిన ప్రభుత్వ అడ్వకేట్**
* **జనవరి 29కి విచారణ వాయిదా**

హైదరాబాద్, డిసెంబర్ 03 : తెలంగాణ బ్యూరో: బీసీ రిజర్వేషన్ల పై దాఖలైన పిటిషన్‌ను హై కోర్టు బుధవారం విచారణ చెపట్టింది. జీవో 9 రద్దును కొరుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ మాదవ రెడ్డి అనే వ్యక్తి



పిటిషన్ దాఖలు చేశారు.పిటిషన్ పై ఛీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చెపట్టింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు చేసేందుకు నాలుగు వారాల సమయం కావాలని ప్రభుత్వ తరపున లెర్నెడ్ కౌన్సిల్ అభ్యర్థన మేరకు హై కోర్టు అనుమతిచ్చింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన రెండు వారాల తరువాత పిటిషనర్ రిప్లై అఫడవిట్ దాఖలు చేయాలని పేర్కొంది. తదుపరి విచారణ జనవరి 29వ తేదికి వాయిదా వేసింది.

## అయ్యప్ప భక్తుల సంఘం మండల అధ్యక్షుడిగా కందిమళ్ళ రంజిత్ కుమార్



ప్రజాస్పూర్తి, నిజాంపేట్: అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం బాచుపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా కందిమళ్ళ రంజిత్ కుమార్ ను నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మండల శాఖ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నిత్యం అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను మండల శాఖ అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్యకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అంకిరెడ్డిగూడెం సర్పంచ్ అభ్యర్థిగా పర్నె శ్రీనివాస్ రెడ్డి నామినేషన్





చౌటుప్పల్, ప్రజాస్పూర్తి: చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ మద్దతుతో పర్నె శ్రీనివాస్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు అంకిరెడ్డిగూడెం గ్రామంలోని శివాలయం నుంచి ర్యాలీగా బయలుదేరారు. గ్రామంలోని ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు. పెద్ద ఎత్తున నామినేషన్ వేయడానికి బయలుదేరారు. అదేవిధంగా 1వ వార్డు సభ్యునిగా బత్తుల అనూష మహేష్ గౌడ్, 4వ వార్డు సభ్యులుగా బత్తుల పద్మ జంగయ్య గౌడ్, 7వ సభ్యులుగా రాపోలు రేణుక సాయిలు, రాపోలు జయమ్మ లక్ష్మయ్య, 8వ సభ్యులుగా వలందాస్ మహేష్ గౌడ్ నామినేషన్లు వేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, చౌటుప్పల మండల ఎన్నికల ఇన్చార్జి రమణగోని శంకరయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, దాసోజు బిక్షమాచారి, రమణగోని దీపిక శంకరయ్య, ఊడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, పర్నె నర్సిరెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కడారి ఐలయ్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు బత్తుల మహేష్ గౌడ్, అంకిరెడ్డిగూడెం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

* **సైబర్ నేరం జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ఫిర్యాదు చేయాలి**



ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ బి. అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సైబర్ నేరం జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ఫిర్యాదు చేయాలని సూచించారు. నేరం జరిగిన ఒక గంటలోపు 1930కి కాల్ చేస్తే బాధితుల డబ్బులను హోల్డ్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ 'గోల్డెన్ అవర్'ను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు అప్‌లోడ్ చేయడం, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం, అపరిచితులతో చాటింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇలా చేస్తే వ్యక్తిగత సమాచారం సైబర్ నేరస్తుల చేతికి వెళ్లి డార్క్ వెబ్‌లో విక్రయించే అవకాశం ఉందని వివరించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జితేందర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల నుంచి తాము, తమ కుటుంబాలను కాపాడుకోవాలని పోలీసులు సూచించారు.

## దత్త జయంతికి ముస్తాబు..



* **ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న దత్తాశ్రమం**

అందోలు, ప్రజాస్పూర్తి: అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలోని దత్తాశ్రమం దత్త జయంతి వేడుకల కోసం ముస్తాబైంది. దత్తా జయంతి వేడుకల సందర్భంగా ఆశ్రమాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం 7.15 గంటలకు దత్తగురు ధ్వజారోహణ కార్యక్రమంతో ప్రారంభవుతుంది. అంతకు ముందు గ్రామంలో ఊరేగింపుగా ధ్వజారోహనాన్ని ఊరేగింపు చేపట్టనున్నారు. అనంతరం ఉదయం 11.15 గంటలకు సత్యనారాయణ వ్రతం, మద్యాహ్నం 12.15 గంటలకు సద్గురు పుండరీకం మహారాజ్, అంజయ్య మహారాజ్ గార్ల ఛాయపఠ పాదుక పూజ, 1 గంటలకు భోజన విరామం, రాత్రి 8గంటలకు శ్రీ దత్తగురు కృష్ణ మహారాజ్ గారి పాదపూజ (చిన్నెల్లి మొగులయ్య, చిన్నెల్లి చెంద్రయ్య దంపతుల చేతుల మీదుగా), 9 గంటలకు పెద్దాపూర్ వాస్తవ్యులు కాశీనాథ్ మహారాజ్ సత్సంగము, ప్రవచనాలు, 10.30 గంటలకు హైద్రాబాద్ వాస్తవ్యులు సితార్ వాద్యకారులు శ్రీశ్రీశ్రీ నందకుమార్, ప్రముఖ హిందుస్థాని గాయకులు, కవి రామచందర్ పంతులు, ప్రముఖ తబల వాద్యకారులు నిర్జప్ల విశ్వనాథ్ పంతులు, ఖాదిరాబాద్ గ్రామ వాస్తవ్యులు శరత్‌చంద్ర గార్లచే బృంద కచేరి కార్యాక్రమాలను నిర్వహించనున్నారు. ఇట్టి భజన కార్యక్రమంలో కన్‌సాన్‌పల్లి, కేరూర్, ఆర్. ఇటిక్యాల, బిజిలీపూర్, ఖాదిరాబాద్, మాసాన్‌పల్లి, గడిపెద్దాపూర్, నాగులపల్లి, మర్వెల్లి, తదితర గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహించబడును. ఉత్సవ కార్యక్రమాలు గ్రామ పెద్దలు, భక్తులు, భజరంగ్‌దళ్ సభ్యుల సహాయ సహకారాలతో జరుపబడునని ఆశ్రమ పీఠాధిపతి కృష్ణ మహారాజ్, కట్ట రామగౌడ్ లు తెలిపారు. ఇట్టి కార్యక్రమాలు మర్వెల్లి వీరప్ప మహారాజ్ ఆద్వర్యంలో జరుగనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి ఉత్సవాలలోభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు.



## దివ్యాంగులకు ప్రత్యేక చట్టాలు

**జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.**

ప్రజాస్పూర్తి, ఇల్లందు:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు కోర్టు నందు ఇల్లందు మండలం న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులను చిన్నచూపు చూసే ధోరణిని ఉందని ఆ ధోరణిని మార్చుకోవాలని వారికి కూడా ప్రత్యేక చట్టాలు ఉంటాయని, చదువు , ఉద్యోగాల భర్తీ, పనిచేసే విషయంలో వారికి కూడా సమాన హక్కులు ఉంటాయని, దివ్యాంగులు సొంత తెలివితేటలతో ఇదేనా వ్యాపారాన్ని ప్రారంభించినట్లయితే తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సేతు యాప్ అనే ప్రత్యేక యాప్ ను ఏర్పాటు చేసినారు. ఈ యాప్ ద్వారా చదువుకున్న దివ్యాంగులు వారి సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకొని ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం సులభంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందని, ఈ యాప్ గురించి అవగాహన లేని దివ్యాంగులు దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని వెసులు బాటు ఉంటుందని, ఈ సందర్భంగా తెలిపినారు. అనంతరం జడ్జి గారి చేతుల మీదుగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులను శాలువాతో సత్కరించి, వారికి పండ్లు ఫలాలు అందించినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

యాదగిరిగుట్ట, ప్రజాస్పూర్తి: బుధవారం యాదగిరిగుట్ట లో యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, రాష్ట్ర పార్టీ నుంచి జిల్లాకు నూతనంగా జిల్లా ఇన్చార్జిగా నియమితులైన హర్షవర్ధన్ రెడ్డి తొలిసారి జిల్లా విచ్చేసిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించడం జరిగింది ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మొత్తం కేంద్ర ప్రభుత్వం తోనే జరిగిందని ,రేపు రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి సైతం అభివృద్ధి జరగాలన్న బీజేపీ తోనే సాధ్యం అని, బూత్ స్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి లో ఉన్న ప్రతి నాయకుడు కృషి చెయ్యాలి అని అన్నారు, బిజెపి బలపరిచినటువంటి అభ్యర్థులను గెలిపించడం వల్ల గ్రామ అభివృద్ధిలో మీరు కూడా భాగ్యసామ్యం కావాలి అని అన్నారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, ఎన్నికల జిల్లా కన్వీనర్ పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, దాసరి మల్లేశం, జగన్మోహన్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, గుండుపెల్లి సత్యం,యాదగిరిగుట్ట పట్టణ శాఖ బిజెపి అధ్యక్షులు కర్రె ప్రవీణ్, చంద్రమౌళి, బుచ్చిబాబు, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు ప్రబారీలు తదితరులు పాల్గొన్నారు

## పుష్కరిణిలో బాబు చావుకి కారణం ఎవరు...?



యాదగిరిగుట్ట, ప్రజాస్పూర్తి : బుధవారం ఉదయం 9 గంటలు సుమారు 10 సంవత్సరాల బాబు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పుష్కరిణిలో పడి బాబు మృతి చెందిన సంగతి తెలిసిందే...ఆ పసి వాడి చావుకి ఎవరు కారణం తల్లి, తండ్రుల లేదా దేవస్థాన అధికారుల...? అనేది సందేహానికి దారి తీసింది. తెలంగాణ తిరుపతి గా పేరు గాంచిన యాదగిరిగుట్ట లక్ష్మీనారాయణ శర్మ స్వామి పుష్కరిని వద్ద మరొకసారి భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది ఎందుకంటే సుమారు 10 సంవత్సరాల బాబు పుష్కరంలో చనిపోవడం కనీసం ఆ అబ్బాయి ఎక్కడినుండి వచ్చాడు ఎలా వచ్చాడు అనేది ఇప్పటికీ సందేహంగానే ఉంది. కనీసం దేవస్థాన సిబ్బంది కూడా అక్కడ ఎలాంటి సీసీ కెమెరాలు బిగించకపోవడం రాత్రివేళలో పర్యవేక్షణ లోపం చాలా ఉన్నాయని భక్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పుష్కరణలో స్నానం ఆచరించే సందర్భంలో కూడా కనీస జాగ్రత్తలు చెప్పేవారు కూడా అక్కడ లేకపోవడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా దేవస్థాన ఈవో కొండపైన కాకుండా కొండ క్రింద కూడా శ్రద్ధ పెట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: బుధవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ అవుటుపల్లి రాంబాబు, సిపిఎం పార్టీ ఎండి. సలీం ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో కలకలం

* **పట్టాలపై పేలిన అనుమానాస్పద పదార్థం**





ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ వద్ద సోమవారం ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. స్టేషన్ మొదటి ప్లాట్‌ఫాం సమీపంలోని రైల్వే పట్టాల వద్ద భారీ శబ్దం వినిపించడంతో ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది.రైల్వే పట్టాల పక్కనే పడివున్న నల్ల సంచిని ఓ వీధి కుక్క తాకిన సమయంలో పేలుడు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఆ కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. శబ్దం విన్న ప్రయాణికులు, స్థానికులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న 3వ పట్టణ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిసర ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ బృందాలకు సమాచారం అందించి, స్టేషన్‌లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రైల్వే పట్టాలు, ప్లాట్‌ఫాంలు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మరే అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అన్న కోణంలో పరిశ్రమ జరుపుతున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అనుమానాస్పద సంచిని అక్కడ ఎవరు, ఏ ఉద్దేశంతో వదిలి వెళ్లారన్న అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ప్రజలు భయపడాల్సిన పనిలేదని పోలీసులు తెలిపారు. అడవి జంతువులను వేటాడడానికి తయారు చేసిన నాటు బాంబును కొరికి కుక్క మృతి

* **సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు : ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

# 19 వ భారత స్కౌట్స్ గైడ్స్ జాతీయ జంబోరీలో పాల్గొన్న మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థులు





ప్రజా స్ఫూర్తి , ఇల్లందు: నవంబర్ 23 నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఘనంగా నిర్వహించబడిన భారత స్కౌట్స్ , గైడ్స్ 19వ జంబోరి కార్యక్రమంలో ఇల్లందు మార్గదర్శిని పాఠశాల నుండి తొమ్మిది మంది స్కౌట్స్ , ఆరుగురు గైడ్స్ తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొన్న వివిధ పాఠశాలలతో పాటు పాల్గొన్నారు. వీరికి పాఠశాల స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ సారథ్యం వహించారు. ఈ జంబోరీలో దాదాపు 250 అంశాలలో వివిధ స్థాయిలలో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్స్ మరియు ట్రోఫీలను గెలుపొందారు. పాఠశాల డైరెక్టర్స్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు మరియు అర్వపల్లి రాధాకృష్ణలు విద్యార్థినీ విద్యార్థులను మరియు స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ ను అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఇల్లందు నుండి మొదటిసారి ఈ కార్యక్రమానికి హాజరైన ఘనత వారి పాఠశాలకు చెందుతుందని అన్నారు అదేవిధంగా తమ మీద విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను దాదాపు 15 రోజులు పాటు ఈ కార్యక్రమం కోసం పంపించినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం వంటి విషయాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు.

# చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పన్నండేళ్ల కాలంలో కులసంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆర్యవైశ్య సంఘ భవనాలను నిర్మించి అభివృద్ధి పరిచామన్నారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయకుమార్ గుప్తా, గౌరవ సలహాదారులు ఇడుకుల్ల కృష్ణమూర్తి గుప్తా, నేటి జగన్నాథం గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజు గుప్తా , కోశాధికారి ఇల్లందుల కృష్ణ కుమార్ గుప్తా, అదనపు కోశాధికారి వడుగురి రాజు గుప్తా, ఉపాధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ గుప్తా, జూలూరి వీరేందర్ గుప్తా, గోపాలపు శ్రీనివాస్ గుప్తా, బెజగం రాజు గుప్తా, వొజ్జల సురేష్ బాబు గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, అదనపు కార్యదర్శి సత్య ప్రసాద్ గుప్తా, కార్యవర్గ సభ్యులు భద్రయ్య గుప్తా, సంఘ సభ్యులు, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులతో ముందుకు సాగని నీట్ పీజీ స్టేట్ కౌన్సెలింగ్




రాష్ట్రంలో వైద్య విద్య పరిస్థితి గందరగోళంగా మారింది. ఏటా నీట్ పీజీ కౌన్సిలింగ్ సమయంలో తెలంగాణ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నీట్ పీజీ రెండు దశల కౌన్సిలింగ్ (ఆల్ ఇండియా కోటా కౌన్సిలింగ్ మరియు స్టేట్ కోటా కౌన్సిలింగ్) లో పాల్గొనేందుకు మిగతా రాష్ట్రాల విద్యార్థుల మాదిరిగా తెలంగాణ విద్యార్థులకు అవకాశం లేకుండా పోతోంది. కోర్టు కేసుల పేరిట కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారులు ఏ మాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహరించడంతో స్టేట్ కోటా కౌన్సిలింగ్ ప్రారంభమే కాకుండా పోయి... తెలంగాణ విద్యార్థులు కేవలం ఆల్ ఇండియా కోటా కౌన్సిలింగ్ కే పరిమితం కావాల్సి వస్తోంది. దీంతో ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీ వంటి ఎంతో మెరుగైన పీజీ సీట్లను కోల్పోవాల్సి వస్తోందని కేయూలో పీజీ జనరల్ మెడిసిన్ లో సీటు వచ్చిన ఓ విద్యార్థి వాపోయారు. తమ కౌన్సిలింగ్ పై అటు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారులకు గానీ ఇటు ప్రభుత్వానికి గానీ ఏమాత్రం శ్రద్ధ లేదని దీన్ని బట్టి అర్థమవుతోందని ఆ విద్యార్థి వాపోయారు. అయితే కోర్టు తీర్పు పేరిట కౌన్సిలింగ్ ఆలస్యం చేయడంతో ఆల్ ఇండియా కోటా (ఏఐక్యూ) ర్యాంకులతో సీట్లు పొందిన నీట్ పీజీ అభ్యర్థులు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారు. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) స్టేట్ కౌన్సిలింగ్ కోసం రాజీనామా (సీట్ విత్ డ్రా) గడువు డిసెంబరు 3తో ముగిసిపోయింది. అయినా ఇంకా తెలంగాణ మాత్రం స్టేట్ కౌన్సెలింగ్‌ను ప్రారంభించలేదు. ఉన్న సీటును ఉంచుకునాలో... స్టేట్ కౌన్సిలింగ్ లో మంచి సీటు కోల్పోవాల్సి వస్తుందని బాధ పడాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు నేటికీ సీట్ మ్యాట్రిక్స్ ప్రకటించకపోవడంతో విద్యార్థులు గందరగోళ పరిస్థితిని ఎదుర్కుంటున్నారు.

# నిమ్స్ లో వరల్డ్ మూవ్‌మెంట్ డిజార్డర్స్ డే



తెలంగాణ బ్యూరో : ప్రభుత్వ ఆరోగ్య పథకం కింద డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్సలు జరుగుతున్న దేశంలోని ఏకైక సంస్థ నిమ్స్ అని... గత రెండు సంవత్సరాల్లో సుమారు 140 డీబీఎస్ ప్రొసీజర్లు విజయవంతంగా పూర్తయ్యాయని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప తెలిపారు. వరల్డ్ మూవ్‌మెంట్ డిజార్డర్స్ డే సందర్భంగా బుధవారం నిమ్స్ లోని న్యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన పేషెంట్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మూవ్‌మెంట్ డిజార్డర్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం, సామాజిక అపహాస్యం (సోషల్ స్టిగ్మా) తగ్గించడం, రోగులు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారం, మెరుగైన చికిత్స కోసం పరిశోధనను ప్రోత్సహించడం, రోగుల కోసం సపోర్ట్ గ్రూపులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని బీరప్ప వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డా. నిరజ్ కుమార్, డా. సిరీష యరీడ, డా. వంసీ కృష్ణ వై, డా. వసుందరా రంగన్, డా. నవీన్ కుమార్ ప్రసంగించి... మూవ్‌మెంట్ డిజార్డర్స్ ఉన్న రోగులు, వారి సంరక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రోగులు నిపుణ వైద్యులతో నేరుగా మాట్లాడి, తమ సమస్యలపై స్పష్టత పొందారు.



## షారాజిపేట గ్రామంలో

# కాంగ్రెస్ పార్టీ నాయకుల జోరుగా ప్రచారం

ఆలేరు, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కంతి మధు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం రోజున గ్రామంలో ప్రచారం నిర్వహించారు.గ్రామంలో గడప గడపకు తిరుగుతూ తమకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకువెళ్తానని,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందే విధంగా చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఎస్ విజయకుమార్,ఎండి సలీం, బిజనీ భాస్కర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్, చిలుకు కిష్టయ్య, పోటీ చేస్తున్న వార్డు సభ్యులు దూడల శ్రీధర్, చిలుకు నాగరాజు, ఐలా యాకాయ, బోదాస్ నర్సింగ రావు, దూడల సంతోష, కంతి బిక్షపతి, కంతి బాలరాజు, పెండ్యాల సత్యనారాయణ, పుట్టల పరశురాం, పెండ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ 24వ రోజు నిర్వహించారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు అంబిటస్ స్కూల్ యాజమాన్యం జైపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాటి తిరుపతి, రామాకుమారి, సౌమ్య, పూజిత, తవితమ్మలు బుధవారం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అన్న ప్రసాద దాతలు మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని, తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అన్న ప్రసాద దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురూ ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ నిర్వాహకులు తౌర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, వంగూరి శ్రీను, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, మార్గం శేఖర్ యాదవ్, బందారపు శివగౌడ్, అందోజు సన్నిధ్ చారి, అప్పిడి శేఖర్ రెడ్డి, బొడిగె భాను గౌడ్, చెరుకు చైతన్య, చందు గౌడ్, తౌర్పునూరి సాయి, తౌర్పునూరి సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, కళ్యాణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా తోట దేవిప్రసన్న

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా అందరితో కలిసి కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితర నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతనంగా నియమితులైన భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న కు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ లు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం, ఏఐసీసీ కార్యక్రమాల అమలు, రాష్ట్రవ్యాప్త కాంగ్రెస్ కార్యక్రమాలు తదితర కీలక అంశాలపై విస్తృత చర్చ చేసినట్టు తెలిపారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని గ్రామమండల స్థాయిలో మరింత బలపరుచుకునే ప్రణాళికలను ఈ సమావేశంలో ఖరారు చేసినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు రూపొందించబోతున్నట్లు ఆమె తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ల ఆవిష్కరణ




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచేందుకు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,ఇతర పోలీస్ అధికారుల సమక్షంలో సైబర్ నేరాల నివారణ కొరకు రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్లను జిల్లా ఎస్పీ విడుదల చేశారు.06 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల అధికారులు,సీఐలు,డీఎస్పీలు "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్,సిఐ జితేందర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్.శ్రీనివాస్,ఇ.శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్సైలు రాజమౌళి,శ్రీను లు పాల్గొన్నారు.

# జాగృతి జనం బాట పోస్టర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : జాగృతి జనం బాటలో భాగంగా ఈ నెల 5వ తారీకు న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే జాగృతి జనం బాట ప్రజా సమస్యలు పై పోరాటం, ప్రజలతో మమేకం కార్యక్రమం ఆహ్వాన పత్రిక, పోస్టర్ లను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జాగృతి నాయకులు.

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ళ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంట సర్కిల్ మున్సిపల్ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి లు హాజరై విభిన్న ప్రతిభావంతులకు జ్ఞాపికలను అందజేశారు. ఇందులో భాగంగా భగత్ సింగ్ నగర్ మదర్ తెరిసా వికలాంగుల వితంతువుల వయవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బీసు వెంకటేశం గౌడ్ కి అందజేసి శాలువాతో సత్కరించారు. వీరితోపాటు జంట సర్కిల్ మున్సిపల్ కమిషనర్లు తను చేసిన దివ్యాంగుల కోసం ఎల్లప్పుడూ ప్రజా సమస్యలు ముందుండే సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేసి ప్రపంచ విభిన్న ప్రతిభావంతులు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుపడితే పని పూర్తయ్యేంతవరకు పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసేవాళ్లే విభిన్న ప్రతిభావంతులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంట మున్సిపల్ సర్కిళ్ల కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సి ఓ లు ప్రసాద్ సురేష్ సాయి వెంకట్ రెడ్డి విభిన్న ప్రతిభావంతులు గుబ్బల నారాయణ శ్రావణ్ కుమార్ ఏసుబాబు నరేందర్ రెడ్డి భ్రమరాంబ రాములు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిగ్గర్ నొక్కకుండానే ఫైరింగ్.. భారత బలగాల కోసం కొత్త ఆయుధ వ్యవస్థ..?

భారత దళాల పోరాట సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా కొత్త అడుగులు పడుతున్నాయి. ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు భారత రక్షణ రంగం ఇజ్రాయెల్ సంస్థతో చర్చలు జరుపుతోంది. చిన్న ఆయుధాల తయారీ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ అర్బెల్ కంప్యూటరైజ్డ్ వెపన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. యుద్ధభూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంతో, చురుగ్గా కదిలేందుకు ఇది ఉపకరిస్తుందని తయారీదారులు వెల్లడించారు.

**ఇది ఎలా పనిచేస్తుందంటే..?**

ఐడబ్ల్యూఐ సీఈఓ షుకి స్క్వార్ట్జ్ మాట్లాడుతూ.. భారత్, ఇజ్రాయెల్ మధ్య చర్చలను ధ్రువీకరించారు. ఈ అర్బెల్ సిస్టమ్‌లో అధునాతన సెన్సర్లు ఉంటాయి. రియల్ టైమ్ బాలిస్టిక్ కంప్యూటేషన్, లక్ష్య సముపార్జన సామర్థ్యం ద్వారా సైనికులు లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించే వీలు ఉంటుంది. ఈ సిస్టమ్ ఆయుధం కదలికను ఎప్పటికప్పుడు గమనిస్తుంది. దానిలో వాడే మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ అల్గారిథం ద్వారా ఆయుధం సరిగా లక్ష్యాన్ని ఛేదించగలదా లేదా..? అని మిల్లిసెకన్లలో అంచనావేస్తుంది. అందుకు ఆయుధ కదలికలు, ట్రిగ్గర్ స్టేటస్, ఎయిమింగ్ ప్యాటర్న్ పరిశీలిస్తుంది.



మొదటి షాట్ తర్వాత షూటర్ ట్రిగ్గర్‌పై వేలు అలాగే ఉంచితే.. అర్బెల్ షూటర్ ప్రవర్తను విశ్లేషిస్తుంది. అది లక్ష్యాన్ని కచ్చితత్వం ఛేదించే పొజిషన్‌లోనే ఉంటే తదుపరి రౌండ్లను కూడా విడుదల చేస్తుంది. దాంతో విచక్షణారహితంగా బుల్లెట్లు రిలీజ్ అయ్యేందుకు అవకాశం ఉండదు. ఈ కంప్యూటరైజ్డ్ ఆయుధ వ్యవస్థ భారత్, ఇజ్రాయెల్ సంస్థ మధ్య చర్చల దశలోనే ఉంది. ఇక ఈ ఐడబ్ల్యూఐ ఇప్పటికే భారత్‌కు కీలక ఆయుధ సరఫరాదారుగా ఉంది. అసాల్ట్ రైఫిల్స్‌ను మన బలగాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. ఈ సంస్థ మన దేశంలో ఉత్పత్తిని కూడా ప్రారంభించింది.



## ఆ 32వేల మంది
## ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!

పశ్చిమ బెంగాల్‌లో ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న 32వేల ప్రైమరీ టీచర్ల నియామకాలు రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. తొమ్మిదేళ్లుగా సర్వీసులో ఉన్న వారిని ఇప్పుడు తొలగిస్తే.. వారి కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సింగిల్ బెంచ్ రద్దు చేసిన.. ఆ 32వేలమంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయని పేర్కొంది. 32వేల ప్రైమరీ టీచర్ల నియామకాల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు బెంగాల్ విద్యా మంత్రి బ్రత్య బసు పేర్కొన్నారు. 32వేల మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉద్యోగాలు పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని పేర్కొంటూ.. టీచర్లకు, ప్రాథమిక విద్యా మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

**ఏమిటీ కేసు?**

2014 ఉపాధ్యాయ అర్హత పరీక్ష తర్వాత నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ 2023లో 32వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. ఆ స్థానాలకు మూడు నెలల్లోపు కొత్త నియామక ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం కేసును విచారించిన జస్టిస్ సుబ్రతా, జస్టిస్ సుప్రతిమ్ భట్టాచార్యలతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వుపై స్టే విధించింది. కొత్త నియామక ప్రక్రియను పూర్తి చేయడానికి రాష్ట్రానికి ఆరు నెలల అనుమతి ఇచ్చింది. ఈ స్టేకు వ్యతిరేకంగా రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో కేసు తుది విచారణ కోసం హైకోర్టుకు తిరిగి పంపింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆ టీచర్ల నియామకాలు చెల్లుతాయని తీర్పునిచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలువడిన ఈ తీర్పు.. విద్యా రంగంలో అవినీతి కుంభకోణాలపై విమర్శలను ఎదుర్కొన్న అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు కొంతమేరకు ఉపశమనం కలిగించింది.



## తత్కాల్‌లో మరో మార్పు..
## కౌంటర్ బుకింగ్స్‌కూ ఓటీపీ

తత్కాల్ టికెట్లకు సంబంధించి రైల్వే శాఖ మరో మార్పునకు సిద్ధమవుతోంది. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద ఇకపై తీసుకునే తత్కాల్ టికెట్లకు వన్‌టైమ్ పాస్‌వర్డ్‌ని తప్పనిసరి చేయనుంది. తత్కాల్ టికెట్ బుకింగ్‌లో అక్రమాలను అరికట్టడంలో భాగంగా ఈ నిబంధనను అమలు చేయనుంది. రిజర్వేషన్ కౌంటర్ల వద్ద నవంబర్ 17 నుంచి ఓటీపీ ఆధారిత తత్కాల్ టికెట్ బుకింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. తొలుత కొన్ని ట్రైన్లతో మొదలుపెట్టి.. తర్వాత 52 ట్రైన్లకు విస్తరించింది. రాబోయే కొద్ది రోజుల్లో ఈ విధానాన్ని అన్ని రిజర్వేషన్ కార్యాలయాలకు విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అంటే ఇకపై కౌంటర్ వద్ద రిజర్వేషన్ ఫారమ్ నింపిన తర్వాత బుకింగ్ సమయంలో మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేస్తేనే టికెట్ బుక్ అవుతుందన్నమాట. రైల్వే టికెట్ల విషయంలో ఇటీవల రైల్వేమంత్రిత్వ శాఖ పలు మార్పులు చేపట్టింది. అక్రమాలకు తావులేకుండా అసలైన ప్రయాణికులకు మేలు చేకూర్చేందుకు ఈ మార్పులు తీసుకొచ్చింది. ఇందులో భాగంగా జులై నుంచి ఆన్‌లైన్ తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ ఓటీపీ వెరిఫికేషన్‌ను తప్పనిసరి చేసింది. అక్టోబర్ నుంచి సాధారణ రిజర్వేషన్ టికెట్లకు సైతం తొలి 15 నిమిషాల బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ ఉన్న యూజర్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.

## భారత్‌లో పుతిన్
## పర్యటన వేళ పశ్చిమ దేశాల పంచాయతీ!

ఢిల్లీ: దిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత పర్యటనకు ముందు చిన్నపాటి దౌత్యపరమైన వివాదం తలెత్తింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని విమర్శిస్తూ ఇండియాలో ప్రచురితమైన ఓ వ్యాసం అందుకు కారణమైంది. దీన్ని యూకే, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రాయడం గమనార్హం. దీనిపై మన విదేశాంగ శాఖ అధికారులు తీవ్రంగా స్పందించారు. గురు, శుక్రవారాల్లో భారత్‌లో పుతిన్ పర్యటించనున్న విషయం తెలిసిందే. శాంతి ఒప్పందం దిశగా పుతిన్‌కు ఏమాత్రం ఆసక్తి లేదని ఓ ప్రముఖ జాతీయ దినపత్రికకు రాసిన వ్యాసంలో వారు ఆరోపించారు. రష్యా కావాలనే ఈ యుద్ధాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఆ దేశం సైబర్ దాడులు చేస్తోందన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందన్నారు. అక్కడి నాయకత్వం దురాక్రమణలకు పాల్పడుతోందని ఆరోపించారు. దీని పరిణామాలు ఉక్రెయిన్ వెలుపల కూడా ఉన్నాయని రాసుకొచ్చారు.

# వలసలపై ఆంక్షలు.. ఆ దేశాలకే నష్టం: జైశంకర్

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసల ఆంక్షలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే.. వాటి సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందన్నారు. చివరకు ఆ దేశాలే నష్టపోతాయని హెచ్చరించారు. దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. చాలా సందర్భాల్లో వాళ్లే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ''నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఈ సంక్షోభానికి ఎటువంటి సంబంధం లేదు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే.. అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే. గత రెండు దశాబ్దాల్లో ఉద్దేశపూర్వకంగా, అన్ని తెలిసే తమ వ్యాపారాలను విదేశాలకు విస్తరించాయి. ఇది వారి వ్యూహం. కాబట్టి.. ఈ సమస్యలకు స్వయంగా



పరిష్కార మార్గాలు కనుగొనాలి. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలనేవి ఇరుపక్షాలకు ప్రయోజనమని పాశ్చాత్య దేశాలు గుర్తించాలి. ఒకవేళ పెద్దఎత్తున ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి. ప్రపంచం అధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ.. నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుంది. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదు'' అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లను సమతుల్యం చేసుకునేందుకు పాశ్చాత్య దేశాలు చివరకు ఓ మార్గాన్ని కనుగొంటాయన్న

## 'ఆహ్వానం లేకుండా వెళ్లను'..
## డీకే 'దిల్లీ టూర్'పై సిద్ధూ కీలక వ్యాఖ్యలు

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు కొనసాగుతున్న వేళ ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి దిల్లీకి పయనమయ్యారు. ఈ వ్యవహారంపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. అధికారిక ఆహ్వానం లేనిదే తాను దేశ రాజధానికి వెళ్లనని చెప్పారు. దిల్లీ పర్యటనలో భాగంగా డీకే ఓ వివాహానికి హాజరు కావడంతోపాటు పార్టీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు నేతలు ఇటీవల తమ నివాసాల్లో పరస్పర అల్పాహార భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఒకవైపు డీకే దిల్లీకి పయనం కాగా.. మరోవైపు సీఎం సిద్ధరామయ్య ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళూరుకు చేరుకున్నారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి భోజనం చేశారు. అయితే, ఈ సందర్భంగా తాము రాజకీయాలపై చర్చించలేదని సిద్ధరామయ్య మీడియాకు తెలిపారు. డీకే దిల్లీ టూర్‌పై ప్రశ్నించగా.. ''ఆయన్ను వెళ్లనివ్వండి. ఎవరైనా అడ్డు చెప్పారా?'' అని బదులిచ్చారు. మీరూ వెళ్తారా?



అని అడిగినప్పుడు.. ''నన్ను పిలిచినప్పుడే వెళ్తాను. ఇప్పుడు ఆహ్వానించలేదు. కాబట్టి వెళ్లడం లేదు'' అని స్పష్టం చేశారు. దిల్లీలో జరిగే సమావేశానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నుంచి ఏమైనా ఆదేశాలు ఉంటే.. కేసీ వేణుగోపాల్ ద్వారా తెలియజేసేవారని చెప్పారు. ఓ వివాహానికి హాజరయ్యేందుకు దిల్లీ వెళ్తున్నట్లు.. ప్రయాణానికి ముందు డీకే శివకుమార్ మీడియాకు చెప్పారు. ఈ నెల 14న దిల్లీలో 'ఓటు చోరీ'పై నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో చర్చలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీపై స్పందిస్తూ.. ''వేణుగోపాల్, రాహుల్, ఖర్గేలను ఆయన కలవడంలో తప్పేంటి?'' అని ప్రశ్నించారు. కేసీ వేణుగోపాల్ మంగళూరు విమానాశ్రయంలో దిగినప్పుడు.. కొంతమంది 'డీకే.. డీకే..' అంటూ నినాదాలు చేశారు. అయితే.. అందులో తప్పేంటని డిప్యూటీ సీఎం అన్నారు. ''గత పదేళ్లుగా ప్రజలు ఈ నినాదాలు చేస్తున్నారు. ఇందులో కొత్తగా ఏమీ లేదు. కొంతమంది 'మోదీ.. మోదీ', మరికొంతమంది 'రాహుల్.. రాహుల్' 'సిద్ధూ.. సిద్ధూ'' అని అంటుంటారు. అందులో తప్పేమీ లేదు. ప్రేమ, ఆప్యాయతలతో వారు నినాదాలు చేస్తారు. వాటిని సరదాగా తీసుకోవాలి'' అని చెప్పారు.

# మోదీకి థాంక్స్.. శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే పోస్టు

కొలంబో: వరదలతో అతలాకుతలమైన శ్రీలంకకు భారత్ సాయం అందించిన విషయం తెలిసిందే. ఈ సాయం పట్ల ఆ దేశ అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకే కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. 'సాగర్‌బంధు' కింద అందించిన సాయాన్ని కొనియాడారు. ''ఇటీవలి



ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో శ్రీలంకకు అందించిన స్థిరమైన మద్దతుకుగానూ భారత్, ప్రధాని నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 'సాగర్‌బంధు' కార్యక్రమం కింద అందించిన తక్షణ సాయం మన లోతైన బంధాన్ని, మన దేశాల మధ్య నెలకొన్న శాశ్వతమైన గుడ్‌విల్‌ను స్పష్టంగా తెలియజేస్తుంది'' అని దిసనాయకే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దిత్వా తుపాను కారణంగా మంగళవారం నాటికి శ్రీలంకలో దాదాపు 400 మంది మృతిచెందారు. 336 మంది గల్లంతయ్యారు. ఇండోనేషియా, శ్రీలంక, థాయ్‌లాండ్‌లను కలిపితే 1,300 మందికి పైగా మృతిచెందారు. 800 మంది ఆచూకీ లభ్యం కాలేదు. కేవలం ఇండోనేషియాలోనే 712 మరణించారు. థాయ్‌లాండ్‌లో 181 మంది చనిపోయినట్లు అధికారులు తెలిపారు.

# డాలర్‌కు 12 లక్షల రియాల్స్.. ఇరాన్ కరెన్సీ దారుణ పతనం

పశ్చిమాసియా దేశం ఇరాన్ ఆర్థికంగా అతలాకుతలం అవుతోంది. డాలర్ విలువతో పోలిస్తే ఇరాన్ కరెన్సీ రికార్డు స్థాయిలో 12 లక్షల రియాల్స్‌కు పతనమైంది. అణు ఆంక్షల ఎఫెక్ట్ ఆ దేశంపై తీవ్రంగా పడింది. అవి ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రియాల్ కుదేలు అవుతుండటంతో ప్రజల రోజూవారీ జీవితం అస్తవ్యస్తమవుతోంది. మాంసం, బియ్యం, ఇతర నిత్యావసరాల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఒకవైపు ధరల మోత.. ఇజ్రాయెల్, అమెరికాతో ఉద్రిక్తతల గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇరాన్‌పై ఆంక్షలతో విరుచుపడ్డారు. ఇరాన్‌తో ముడిచమురు వ్యాపారం చేస్తోన్న సంస్థలపై ఆంక్షలు విధించారు. అందులో చైనాకు డిస్కౌంట్‌కు విక్రయిస్తోన్న చమురు సంస్థలు కూడా ఉన్నాయి. ఈ సెప్టెంబర్‌లో ఐరాస ఇరాన్‌పై అణు ఆంక్షలను పునరుద్ధరించింది. దాంతో విదేశాల్లో ఉన్న ఇరాన్ ఆస్తులు స్తంభించిపోయాయి. ఆయుధ ఒప్పందాలు నిలిచిపోయాయి. ఇరాన్ బాలిస్టిక్ మిస్సైల్ ప్రోగ్రామ్‌లో ఏదైనా పురోగతి ఉంటే కఠిన చర్యలు ఎదర్కోవాల్సి ఉంటుంది. ఇక ఇరాన్ (Iran)కు ఇంటా పలు సమస్యలు ఉన్నాయి. అవినీతి, అసమర్థ నిర్వహణ వంటివి వేధిస్తున్నాయి. పవర్ గ్రిడ్‌ల వైఫల్యంతో దేశంలో గంటలపాటు బ్లాకవుట్‌లను చవిచూస్తోంది. ఇరాన్‌లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్న నేపథ్యంలో ఇంధన సంక్షోభం వెంటాడుతోంది. భారీ స్థాయిలో సహజవాయువు, ముడి చమురు నిక్షేపాలు ఉన్నప్పటికీ.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇంధన రంగాన్ని సిద్ధం చేయలేకపోతోందనే వాదన ఉంది. దీంతో కీలక సమయాల్లో ఇంధన కొరత ఏర్పడుతున్నట్లు సమాచారం. అణ్వస్త్ర కార్యక్రమాల కారణంగా



అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యంతో ఇరాన్ అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలర్‌కు 32వేల రియాల్స్ ఉండేవి. 2018లో ట్రంప్ ఆ ఒప్పందం నుంచి బయటకువచ్చారు. మళ్లీ ఒప్పందం కోసం చర్చలు మొదలుపెట్టినప్పటికీ.. అవి ప్రస్తుతం నిలిచిపోయాయి. దాంతో కొంతకాలంగా భారీగా పతనమవుతూ వస్తోన్న రియాల్ విలువ.. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల నాటికి 7.03లక్షలకు చేరుకుంది. ఆ పతనం కొనసాగుతూనే ఉంది.

# మానవత్వాన్ని బలిపెట్టొద్దు.. డబ్బు మత్తులో.. బంధాలు ఛిద్రం! సజ్జనార్ ఎమోషనల్ ట్వీట్

కరీంనగర్ జిల్లా రామడుగులో రూ. 4 కోట్లకు బీమా చేయించి అన్నను ఘోరంగా హతమార్చాడు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. బీమా సంస్థ ప్రతినిధులకు అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బుధవారం ఎక్స్ వేదికగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. డబ్బు మత్తులో.. బంధాలు ఛిద్రం అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. 'బీమా డబ్బుల కోసం తోడబుట్టినవాడినే కడతేర్చిన ఈ ఘటన, మన సమాజం ఎటు పోతోందో చెప్పకనే చెబుతోంది. పేగుబంధం కంటే పైసలే ఎక్కువనుకోవడం అత్యంత దురదృష్టకరం. గుర్తుంచుకోండి.. కష్టమొస్తే నోట్లు కన్నీళ్లు తుడవవు. ఆస్తులు ఆలింగనం చేసుకోవు. సిరి సంపదలు వస్తాయి.. పోతాయి,





కానీ తోడబుట్టిన వాడు, కన్నవారు, కష్టంలో నిలిచే స్నేహితుడు.. ఇవే నిజమైన ఆస్తులు. అవి మనతోనే ఉంటాయి. ఏ బ్యాంక్ బ్యాలెన్స్ గుండె చప్పుడును కొనలేదు. ఏ బీమా పాలసీ పోయిన ప్రాణాన్ని తిరిగి తేలేదు. దురాశ కోరల్లో చిక్కుకుని మానవత్వాన్ని బలి పెట్టొద్దు. డబ్బు శాశ్వతం కాదు.. మనిషి, మమకారాలే ముఖ్యం' అని సజ్జనార్ ట్వీట్‌లో పేర్కొన్నారు.



## ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు
# హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్: ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రోస్‌ను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. రోనాల్డ్ రోస్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. డీవోపీటీ ఉత్తర్వులను రోనాల్డ్ రోస్ క్యాట్‌లో సవాల్ చేయగా.. స్థానికత ఆధారంగా ఆయన్ను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో.. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ

దిల్లీ: క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డివిమర్శించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో



పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు.

# దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇంకెప్పుడు?

తెలంగాణ బ్యూరో: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేండ్లు అవుతున్నా దివ్యాంగుల పెన్షన్లు పెంచడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో ఆరోపించారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించేందుకు ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. నాడు కేసీఆర్ ప్రభుత్వంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతికేలా వారి అభ్యున్నతి కోసం అనేక పథకాలను తీసుకొచ్చామని తెలిపారు. కేసీఆర్ దివ్యాంగులకు అత్యధికంగా రూ.4,016 పెన్షన్ ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక ఆసరా పెన్షన్ ద్వారానే దాదాపు రూ.10 వేల కోట్లు అందించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం నుండి 4 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం తీసుకున్నామని..



దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా అనేకమందికి సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించామని తెలిపారు. కానీ.. అధికారం కోసం దివ్యాంగులకు రూ.6 వేల పింఛను, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ లాంటివి ఆశ చూపి రెండేళ్లు అవుతున్నా దానిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం నినదిస్తుందని, సమస్యల పరిష్కారానికి వారి వెంట నడుస్తుందని భరోసా ఇచ్చారు.

# 'స్థానిక' ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ

**: మంత్రి పొంగులేటి**

హైదరాబాద్: భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు.



## అరవింద్ కుమార్‌పై చర్యలకు
# అనుమతి కోరుతూ డీవోపీటీకి సీఎస్ లేఖ

ఫార్ములా ఈ కేసులో నిందితుడిగా పేర్కొన్న ఐఏఎస్ అరవింద్ కుమార్ పై చర్యలకు అనుమతి కోరుతూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ (డివోపిటీ) ఇండియన్ గవర్నమెంట్ ఏజన్సీ కి ఛీఫ్ సెక్రటరీ రామకృష్ణరావు లేఖ రాశారు. ఈ కార్ రేస్ కేసులో యాంటి కరప్షన్ బ్యూరో(ఏసీబీ) ఇచ్చిన నివేదిక పై చర్యలు చెపట్టేందుకు సీఎస్ డివోపిటికి లేఖ రాశారు. డివోపిటి అనుమతి ఇచ్చిన నేపథ్యంలో సీఎస్ ఏసీబీకి ఆదేశాలు జారీ చేయనున్నారు. కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు గవర్నర్ కూడా అనుమతిచ్చారు. ఫార్ములా ఈ కార్ కేసులో ఛార్జ్‌షిట్ దాఖలు చేసేందుకు ఏసీబీ సన్నద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. కేసులో ఏ1గా పేర్కొన్న కేటీఆర్‌ను, ఏ2గా పేర్కొన్న అరవింద్



కుమార్‌ను ఏసీబీ అధికారులు రెండు సార్లు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. ఇద్దరిని ఒకే వేదిక పై విచారిస్తారని భావించినా అడుగు ముందుకు పడలేదు. కేటీఆర్, అరవింద్ కుమార్ అరెస్ట్ జరుగుతుందని ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఫార్ములా ఈ కార్ రేస్‌లో ప్రభుత్వం ఏ చర్యలు చేపట్టబోతుందనే అంశం ఆసక్తిగా మారింది.

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని
# విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి




హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. "విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టను"అని జగ్గారెడ్డి అన్నారు.



# తెలంగాణ అభివృద్ధి మా లక్ష్యం : పెద్దపల్లి ఎంపీ

తెలంగాణ అభివృద్ధి మా లక్ష్యం అని, రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ప్రధానమంత్రి మోదీని రావాలని కోరామని పెద్దపల్లి వంశీకృష్ణ తెలిపారు. బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం తో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రులను తెలంగాణకు రావాలని ఆహ్వానం అందించామని తెలిపారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు హాజరుకావలసిందిగా ఆహ్వానించారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే, ఐటీ, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తో విడివిడిగా సమావేశమై సమ్మిట్ ఆహ్వాన పత్రాలను అందించారు. సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల విస్తరణ, భవిష్యత్ ప్రాధాన్యత అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరుగుతుందని వంశీ తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ అభివృద్ధి దిశలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి కేంద్ర, రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకం అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.



# కొత్తగూడెం రైల్వేస్టేషన్ సమీపంలో నాటుబాంబులు.. వీధి కుక్క కొరకడంతో పేలుడు

కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా కొత్తగూడెం రైల్వేస్టేషన్ సమీపంలో నాటుబాంబులు కలకలం సృష్టించాయి. చెత్తకుప్పలో ఉన్న బాంబును వీధి కుక్క కొరకడంతో అది పేలింది. ఈ ఘటనలో కుక్క మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. చెత్తకుప్పలో మరో 4 నాటుబాంబులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

# నగరం నడి బొడ్డున గర్జించిన జర్నలిస్టులు

*** న్యాయం కావాలంటూ... నినాదాలతో మర్మోగిన సమాచార శాఖ కార్యాలయ ప్రాంగణం**

*** రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన కలం కార్మికులు**

(ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్) హైదరాబాద్: డిసెంబర్3 : పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టి యు డబ్ల్యూ జె ) ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజేపిలుపుపైస్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఏంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులువిజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి,వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఈ మహా ధర్నాలో వయోదిక జర్నలిస్టుల సంక్షేమ సంఘం కూడా భాగస్వామ్యం అయ్యింది. ఆ సంఘం నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర నాయకులుబాలరాజు గౌడ్, కోటగిరి దైవాదీనం, దాస్, వెంకటయ్య, అశోక్, యాద గిరి, గోళ్ళ రమేష్,సుభాస్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు


























# ఐఎండీబీ పాపులర్ నటులు, దర్శకుల జాబితా

## సైయారా నటులు, దర్శకుడికి తొలిస్థానం

## తెలుగు నుంచి చోటు దక్కించుకోని తెలుగు స్టార్స్




**టాకీస్:** సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్‌లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ఐఎండీబీ ప్రతి ఏడాది సినిమాలతో పాటు తారలకు సంబంధించి వివిధ కేటగిరీలలో ప్రేక్షకాదరణ పొందిన జాబితాను ప్రకటిస్తున్నది. తాజాగా ఈ ఏడాది పాపులర్‌గా నిలిచిన తారల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలుగు నుంచి ఒక్కరు కూడా చోటు దక్కించుకోకపోవడం విశేషం. సైయారా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలీవుడ్ యువ నటులు ఆహన్ పాండే, అనిత్ పడ్డా.. వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇక కూలీ కామియోతో మెరిసిన ఆమిర్ ఖాన్ ఈ ఏడాది మోస్ట్ పాపులర్ తారల జాబితాలో మూడవ స్థానంలో నిలిచాడు. హోమ్ బౌండ్ సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగవ స్థానంలో నిలువగా.. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాతో అలరించిన నటుడు లక్ష్య ఐదవ స్థానంలో దక్కించుకున్నాడు. రష్మిక మందన్నా ఆరో స్థానంలో నిలువగా.. లోక చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానం దక్కించుకుంది. ధడక్ సినిమాలో నటనకు గాను తృప్తి డిమ్రి ఎనిమిదో స్థానంలో నిలువగా.. రుక్మిణి వసంత్ 9వ స్థానం, రిషబ్ శెట్టి 10వ స్థానం దక్కించుకున్నారు. దర్శకుల జాబితాలో ఐఎండీబీ విడుదల చేసిన డేటా ప్రకారం ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులు ఎవరు అనేది చూసుకుంటే. సైయారాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులలో అగ్ర స్థానంలో నిలిచాడు. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో ఎంట్రీ ఇచ్చిన షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ ఈ ఏడాది రెండో స్థానంలో నిలిచాడు. కూలీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న లోకేష్ కనకరాజ్ మూడో స్థానంలో నిలువగా.. నిశాంచీతో హిట్ అందుకున్న అనురాగ్ కశ్యప్ నాలుగో స్థానంలో, ఎల్ 2 ఎంపురాన్ సినిమాతో హిట్ అందుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఐదో స్థానంలో నిలిచారు. ఆమిర్ ఖాన్‌తో సితారే జమీన్ పర్ లాంటి సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ఆర్.ఎస్. ప్రసన్న ఆరో స్థానంలో నిలువగా.. మెట్రో ఇన్ డినోతో అనురాగ్ బసు ఏడో స్థానంలో నిలిచాడు. మలయాళం కొత్త లోక సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు డొమినిక్ అరుణ్ ఎనిమిదో స్థానంలో చోటు దక్కించు కోగా.. ఛావా దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ 9వ స్థానం, హోమ్ బౌండ్ చిత్రంతో నీరజ్ ఘైవాన్ 10వ స్థానంలో చోటు దక్కించుకున్నాడు.

# వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు

## ఔట్‌పుట్ రావాలంటే..సమిష్టిగా పనిచేయాల్సిందే

## తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు

**టాకీస్:** బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణెలి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. జీవితం-పని మధ్య బ్యాలెన్స్ చాలా అవసరం అని దీపిక చెప్పిన మాటలకి పలువురు సెలబ్రిటీలు ఆమెకు మద్దతు తెలిపారు. మనసు, శరీరం ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి అవుట్‌పుట్ సాధ్యం కాదని కూడా ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఒక మంచి సీన్ రావాలంటే కెమెరా నుంచి లైటింగ్ వరకు, నటీనటులు నుంచి టెక్నీషియన్ల వరకూ అందరూ సమయం పట్టించుకోకుండా అంకితభావంతో పని చేస్తారని ఆయన అన్నారు. ఇక్కడ 8



గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ పరిశ్రమలలో వర్క్ మోడల్ ఒక్కో రకంగా ఉంటుంది. తెలుగులో మహానటి చేస్తున్నప్పుడు కొన్నిసార్లు సాయంత్రం ఆరు గంటలకే షూటింగ్ అయిపోయేది. తమిళంలో పరిస్థితి కొంచెం వేరుగా ఉంటుంది. ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అతిగా పనిచేయడం కంటే, రోజూ కొంచెం అదనంగా పనిచేయడం బెస్ట్ అని దుల్కర్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీ ధోరణి, ప్రాజెక్ట్ డిమాండ్స్ మీద వర్కింగ్ అవర్స్ ఆధారపడి ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు.. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీపికా పదుకొణెలి వ్యాఖ్యలపై రానా,దుల్కర్ స్పందించడంతో సినీ పరిశ్రమలో వర్కింగ్ అవర్స్‌పై చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.



# MOVIE TIME

# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

టాకీస్: తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది.

# అఖండ 2లో బోయపాటి శ్రీను కుమారుడు..



**టాకీస్:** టాలీవుడ్‌లో హిట్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చేది బాలకృష్ణ, బోయపాటి శీను. ఈ ఇద్దరూ మరోసారి బాక్సాఫీస్‌పై దండయాత్ర చేసేందుకు సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని తెలిసిందే. టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మూవీ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే ప్రమోషనల్ టూర్‌లో బిజీగా ఉన్నారు. సినిమా విడుదల నేపథ్యంలో బోయపాటి శ్రీను ఎక్స్ ద్వారా తన అభిప్రాయాలను అభిమానులతో షేర్ చేసుకుంటున్నాడు. ఈ చిత్రంలో బోయపాటి శీను చిన్న కుమారుడు వర్షిత్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తాను అఖండ 2లో ఒక పాత్రలో నటిస్తున్నానని వర్షిత్ చెప్పినప్పటికీ.. ఆ వివరాలేంటనేది మాత్రం చెప్పలేదు. అయితే వర్షిత్ తండ్రి బోయపాటి మాత్రం దీనిపై క్లారిటీ ఇచ్చేశాడు. వర్షిత్ అఖండ 2లో భక్త ప్రహ్లాదుడిగా కనిపించబోతున్నాడని చెప్పాడు. ట్రైలర్‌ను సరిగ్గా గమనిస్తే ప్రహ్లాదుడి గెటప్‌లో ఉన్న కిడ్‌ను చూడొచ్చు. మరి బోయపాటి అఖండ 2లో భక్త ప్రహ్లాదుడి పాత్రను ఎలా డిజైన్ చేశాడు.. కథకీ భక్త ప్రహ్లాదుడిగా ఎలాంటి లింక్ ఉంటుందని మాత్రం సస్పెన్స్‌లో పెట్టాడు. ఈ చిత్రంలో ఆదిపినిశెట్టి విలన్‌గా నటిస్తున్నాడు. హర్షాలి మల్హోత్రా, పూర్ణ, కబీర్ దుహన్ సింగ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ సీక్వెల్‌లో గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. అఖండ 2 చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# విడుదల తేదీని ప్రకటించిన కార్తీ

# 'అన్నగారు వస్తారు'

టాకీస్: స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు




చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ

# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?

**టాకీస్:** ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు-ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెలి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.